విశాలాంధ్ర కృష్ణా జిల్లా

ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థిని అదృశ్యం

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక లింగవరంరోడ్డులోని ఎస్సీ హాస్టల్‌లో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని అదృశ్యం అయినట్లు ఫిర్యాదు అందడంతో సోమవారం 1టౌన్ సి.ఐ రమేష్ తన సిబ్బందితో కలసి వివరాలు సేకరించారు. ప్రైవేట్ కళాశాలలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థిని ఆదివారం రాత్రి 12 గంటలకు హాస్టల్‌లో వాష్ రూమ్ కని బయటకు వచ్చి, అనంతరం కనబడకపోవడంతో వసతి గృహ వార్డెన్ వన్ టౌన్ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. విద్యార్థిని స్నేహితుల ద్వారా వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

డ్రగ్స్ వద్దు ప్రాణం ముద్దు

విశాలాంధ్ర-మచిలీపట్నంటౌన్ : మాదకద్రవ్యవసనం ప్రాణాంతకం కాకూడదని సీనియర్ సివిల్ జడ్జి కె.వి.రామకృష్ణయ్య పిలుపునిచ్చారు. సోమవారం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కోనేరు సెంటర్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు డ్రగ్స్ వద్దు ప్రాణంముద్దు అనే నినాదాలతో ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం వద్ద మానవ హారం ఏర్పాటు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ మాదకద్రవ్యాలు వాడకం వల్ల చిన్న వయసులోనే జీవితాన్ని కోల్పోవడం జరుగుతుందని, ఇందుకు వారి కుటుంబ నేపథ్యం, క్యూరియాసిటీ, ఒంటరితనం, మానసిక ఒత్తిడి, మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే దుష్ప్రభావాలు, కుటుంబ కలహాలు, పేదరికం ముఖ్య కారణంగా కనిపిస్తుందని, ఈ సమస్యల నివారణకుతల్లిదండ్రులు ఎక్కువ సమయం పిల్లలతో గడపడం,ఆరోగ్యకరమైనఅలవాట్లు నేర్పటం, పిల్లలకు డబ్బులు తక్కువగాఇవ్వటం,ఆరోగ్యకరమైన వినోద కార్యక్రమాలలో పాల్గొనటం వంటి చేయాలని సూచించారు.

మహిళలపై వేధింపులు నివారించాలి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లా లోని అన్ని పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేదింపులు నివారించాలని జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమంలో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ రూపొందించిన పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేదింపులు చట్టం 2013 గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడతూ మహిళలపై లైంగిక వేదింపులు నివారించేందుకు ప్రభుత్వం 2013 లో చట్టం తీసుకొచ్చిందన్నారు. ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలు, స్వచ్ఛంద సంస్థలు, నర్సింగ్ హెూమ్స్, పరిశ్రమలు, క్రీడా సంస్థలు, ఆసుపత్రులు, సహకార సంస్థలు, విద్యాసంస్థల, కార్పోరేషన్లు, స్వయం ఉపాది ప్రదేశాలు, బ్యాంకులు తదితర అన్ని పనిచేసే ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేదింపులు నిరోధించే ఉద్దేశ్యంతో అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా స్థాయిలో స్థానిక కమిటీని కూడా ఇప్పటికే ఏర్పాటు చేశామన్నారు. కమిటీల పనితీరును పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో 29 మంది నోడల్ అధికారులను నియమించామన్నారు. మహిళల పట్ల లైంగిక వేదింపులుగానీ, భౌతిక రూపంలో గానీ సంభాషణ రూపంలో గానీ వేదించినట్లయితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవడం చట్టరీత్యా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కె. చంద్రశేఖర రావు, ఆర్డీఓ ఎం.వాణి, ఐసిడిఎస్‌పిడి సువర్ణ, డిఎస్‌ఓ పార్వతి, డిఎంహెచ్ఓ డా. గీతాబాయి, కెఆర్ఆర్ పి ఎస్‌డిసి శ్రీదేవి, డ్వామా పీడీ జివి. సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఆర్ అండ్ బి ఆర్‌డబ్ల్యు ఎస్ శ్రీనివాసరావు, శివప్రసాద్, సర్వే భూ రికార్డుల ఏడి మనిషా త్రిపాఠి, ఏపిఎంఐపి పిడి విజయలక్ష్మీ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కోర్టు కేసులపై కలెక్టర్ సమీక్ష

కోర్టు కేసుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సకాలంలో కౌంటర్ ఫైళ్లు, అప్పీలు దాఖలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టర్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ఆవారంలో ఉన్న కోర్టు కేసుల గురించి చర్చించడం జరుగుతుందన్నారు. ఏదైనా కోర్టు ఉత్తర్వులు ఉంటే అమలు చేయాలని లేదా కౌంటర్లు గానీ అప్పీళ్లు దాఖలు సకాలంలో చేయాలన్నారు. ఈ వారంలో 23 కేసులు ఉన్నాయని, అందులో ప్రధానంగా రెవెన్యూ, జలవనరుల శాఖ, పౌరసరఫరాల సంస్థ, డిపిఓ, అటవీ తదితర శాఖలు ఉన్నాయన్నారు. జిల్లా అధికారులు వారి సిబ్బంది వలన తప్పిదం జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కోర్టు కేసుకు సంబందించి ప్రాథమిక దశలోనే ప్రభుత్వ ఉత్తర్వులుగాని, సూచనలు గాని కోర్టుకు అందజేసిన ఎడల కోర్టువారు ఆ కేసును అనుమతించరు. మధ్యంతర ఉత్తర్వులు వచ్చిన ఎడల వాటిని అమలుచేసి పక్కాగా రికార్డు చేసుకోవాలన్నారు. చివరి ఉత్తర్వులు వచ్చాక దానిని అమలు చేయడం గానీ అప్పీలుకు సోవాల్సి వస్తే సకాలంలో వేయాలన్నారు. కోర్టు ధిక్కరణ ఎట్టి పరిస్థితుల్లోనూ కాకూడదని స్పష్టం చేశారు. కోర్టు మధ్యంతర ఉత్తర్వులకు సంబందించి 16 కేసులు ఉన్నాయని, వాటిని సకాలంలో అమలు చేయాలన్నారు. వచ్చే సమావేశానికి శాఖల వారీగా పెండింగులో ఉన్న కోర్టు కేసుల జాబితా సిద్ధం చేయాలన్నారు. కోర్టుకు తాను హాజరయ్యే పరిస్థితి రానివద్దని హెచ్చరించారు. ఉద్యోగులకు సంబందించిన సమస్యలను సంబంధిత జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ కె. చంద్రశేఖర రావు,ఆర్డీఓ ఎం.వాణి, జడ్పీ సీఈఓ ఆనంద్ కుమార్, డిఎంహెచ్ఓ డా. గీతాబాయి, డ్వామా పీడీ జివి. సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వర నాయక్, ఆర్ అండ్ బి ఆర్‌డబ్ల్యు ఎస్. శ్రీనివాసరావు, శివప్రసాద్, సర్వే భూ రికార్డుల ఏడి మనిషా త్రిపాఠి, ఏపి ఎంఐపి పిడి. విజయలక్ష్మీ తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థిని అదృశ్యం కేసు
వేగవంతం చేయాలి

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి సాయికుమార్

విశాలాంధ్ర-గుడివాడ : ఎస్సీ హాస్టల్‌లోని విద్యార్థిని అదృశ్యం కేసును వేగవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం.సాయికుమార్ అన్నారు. సోమవారం స్థానిక లింగవరం రోడ్డులోని ఎస్సీ హాస్టల్‌లో ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థిని అదృశ్యం విషయం తెలుసుకున్న అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) నాయకులు వసతి గృహాని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి ఎం.సాయికుమార్ వసతి గృహ వార్డెన్‌తో మాట్లాడి అరా తీశారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ అదృశ్యమైన బాలిక ఆచూకీ పై పోలీసులు విచారణ వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కృష్ణా జిల్లా కన్వీనర్ సాదిక్, నాయకులు కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పార్థసారథికి కలెక్టర్ స్వాగతం

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి సోమవారం మచిలీపట్నంలోని రహదారులు భవనాల అతిథి గృహంకి చేరుకోగా జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ, జిల్లా పోలీస్ అధికారి గంగాధర్‌రావు, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు, ఆర్డీఓ ఎం.వాణి, హౌసింగ్ పీడీ సూర్యనారాయణ, సమాచార పౌర సంబంధాల అధికారి ఎం.వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఎం. పద్మావతి డిఎస్‌ఓ పార్వతి తదితర జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన, అమలవుతున్న వివిధ అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలు, శాంతిభద్రతలు తదితర అంశాలపై వారిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

కాల్వ పూడిక తీత

విశాలాంధ్ర-గన్నవరం : విజయవాడ రూరల్ మండలం అంబాపురంలో 4 రోజులుగా పడుతున్న వర్షాలతో పంట పొలాల్లో నీరునిలచి, వరినారు నీట మునిగాయని, గ్రామంలో రైతులు సర్పంచ్ సీతయ్య చెప్పగా, సీతయ్య ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకి తెలిపారు. వెంటనే వెంకట్రావు సోమవారం 200 మెషీన్‌తో బుడమేరులోకి వెళ్ళే కాలువ పూడిక తీయించి, పొలాల్లో నీరు దిగువకు బుడమేరులోకి వెళ్ళేలా పూడిక తియించారు, దీనితో రైతులు అందరూ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావుకి మరియు సర్పంచ్ సీతయ్య ధన్యవాదాలు తెలిపారు.

ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-పమిడిముక్కల: నేటి నుంచి గ్రామాల్లో నుంచి సచివాలయాలు, పాఠశాల లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ కేంద్రాలను చిన్నపిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ షేక్ సుభాని తెలిపారు.సోమవారం ఆయన మాట్లాడుతూ ఐదు నెలల చిన్నారులు నుంచి ప్రభుత్వం ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆధార్ కేంద్రాల వివరాలు తెలిపారు.23వ తేదిన సచివాలయం (లంకపల్లి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (పమిడిముక్కలు), 24న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (మేడూరు) ఉన్నతి పాఠశాల (కపిలేశ్వరపురం) 25న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (చోరగుడి) ఉన్నత పాఠశాల (తాడంకి) 26న సచివాలయం (కృష్ణాపురం) యం.పి.యు.పి.పాఠశాల (గురజాడ), 27న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (అగినపర్రు) ఉన్నత పాఠశాల (హనుమంతపురం) లలో ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేశారని ఆయా గ్రామాల్లో ఉన్న చిన్న పిల్లలు ఆధార్ కార్డు కు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ సుభాని కోరారు.

పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం శ్రీ సిద్దేంద్ర యోగి కూచిపూడి కళాపీఠంలో సోమవారం యక్షగానం, సాత్వికాభినయం కోర్సులలో రాత పరీక్ష ప్రారంభమయ్యాయి. ఈ పరీక్షలకు పరీక్షాధికారిగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఏలేశ్వరపు శ్రీనివాసులు కొనసాగగా పర్యవేక్షకునిగా వైస్ ప్రిన్సిపాల్ గానున్న అసిస్టెంట్ ప్రొఫెసర్.డాక్టర్ చింతా రవి బాలకృష్ణ వ్యవహరించారు. కాగా యక్షగానం డిప్లమో కోర్సు కు ఆరుగురు విద్యార్థులు హాజరు కాగా సాత్వికాభినయం కోర్సుకు ముగ్గురు విద్యార్థులు హాజరైనట్లు చీఫ్ సూపరింటెండెంట్ గా వ్యవహరించిన డాక్టర్ చింతా రవి బాలకృష్ణ తెలిపారు.

వేకనూరులో విషాదఛాయలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : వేకనూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. మండల పరిధిలోని వేకనూరు గ్రామానికి చెందిన మాదివాడ ఏడుకొండలు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. గన్నవరం సమీపంలోని చైతన్య కళాశాల వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడుకొండలు తీవ్ర గాయాలుపాలైయ్యారు. చైతన్య కళాశాలలో చదువుకుంటున్న తన కుమార్తెను చూసేందుకు వెళ్ళిన ఏడుకొండలు రోడ్డు దాటే క్రమంలో అతివేగంగా దూసుకువచ్చిన ఒక కారు ఢీ కొనడంతో తీవ్ర గాయాలకు గురికాగా స్థానికులు హుటాహుటినా స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినా ఫలితం లేక మృతి చెందాడు. దీంతో ఏడుకొండలు మృతదేహాన్ని విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టమ్ అనంతరం ఏడుకొండలు మృతదేహాన్ని స్వగృహం అయిన వేకనూరుకు తరలించే ఏర్పాటు చేశారు. మృతుడు ఏడుకొండలు జనసేన పార్టీ నాయకుడు గుడివాక శివరాంకు దగ్గర బంధువు. ఏడుకొండలుకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. పలువురు ఏడుకొండలు మృతదేహాన్ని సందర్శించి, నివాళ్ళు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

శాంతి కళ్యాణం

విశాలాంధ్ర-అవనిగడ్డ : స్వామి వారి శాంతి కళ్యాణం కనుల పండుగగా నిర్వహించారు. మండల పరిధిలోని పులిగడ్డ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకుని శాంతి కళ్యాణం ఆలయ ప్రధాన అర్చకులు వేదమంత్రోచ్ఛారణల నడుమ నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారి శాంతి కళ్యాణం తిలకించి స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ధర్మకర్త యార్లగడ్డ శ్రీనివాసరావు భక్తులకు కావలసిన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'మీ కోసం'

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ప్రజా సమస్యల పట్ల తక్షణమే స్పందిచి తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకె. బాలాజీ అధికారులను ఆదేశించారు సోమవారం జిల్లా కలక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక"మీకోసం" కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ ప్రజల సమస్యలను ఎంతో ఓపిగ్గా విని సంబందిత శాఖల అధికారులను పిలిపించి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు వివిధ ప్రాంతాల నుండి ఎన్నో వ్యయప్రయాసలకోర్చి తమ సమస్యలను విన్నవించుకొనేందుకు వస్తుంటారని, వారి పట్ల శ్రద్ధ వహించి వారి సమస్యలను త్వరగా పరిష్కరించాలన్నారు. మొత్తం 112 అర్జీలు జిల్లా యంత్రాంగానికి అందాయి. పెడన మండలం కాకర్లమూడి గ్రామానికి చెందిన శ్రీనివాసు తమ గ్రామంలో ఆక్రమణలు తొలగించి రహదారి నిర్మించాలని కోరుతూ అర్జీ అందజేశారు. గుడివాడకు చెందిన బి. వెంకట సుబ్బారావు గుడ్లవల్లేరు మండలం విన్నకోట గ్రాంంలో ఎల్పీ నెం.2142లో సెంటుకు బదులు0.92 సెంట్లు ఆన్లైనలో పట్టాదారు పుస్తకంలో తప్పుగా నమోదు చేశారని సర్వే చేసి దాన్ని సరిచేయాలని కోరుతూ అర్జీ ఇచ్చారు. ఇల్లు కట్టుకోవడానికి పట్టా రిజిస్ట్రేషన్ పర్మిషన్ ఇవ్వాలని కోరుతూ షేక్ హుస్సేన్ అర్జీ అందజేశారు. నారాయణపురానికి చెందిన వికలాంగురాలు కృష్ణకుమారి ఏపని చేయలేనని తన భర్త కూడా ఏమీ చయలేని స్థితిలో ఉన్నాడని ఆదుకునేవారు ఎవరూ లేరని తనకు 35 కేజీల బియ్యం మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేసింది

ఉద్యోగులకు యోగా శిక్షణ తరగతులు

ఆరోగ్యమే మహాభాగ్యమని అంటూ జిల్లా కలెక్టర్ ప్రతి ఒక్క ఉద్యోగి ఉచిత యోగ తరగతులలో పాల్గొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. ఉద్యోగ జీవితంలో ఎన్నో ఒత్తిళ్లకు గురౌతారని, వాటన్నిటిని అధిగమించ దానికి ఆరోగ్యం బాగుండాలని యోగాసనాలు ఎంతగానో ఉపయోగపడ తాయనానరు. 23తేదీ నుండి ప్రతి రోజూ ఉదయం 6 నుంచి 7 గంటల వరకు మచిలీపట్నం లోని జడ్పీ కన్వెన్షన్ హాలులో ఉచిత యోగ శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ఈ తరగతుల్లో ప్రతి ఒక్క ఉద్యోగి పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కె. చంద్రశేఖర రావు, ఆర్డీఓ ఎం. వాణి, ఐసిడిఎస్‌పిడి సువర్ణ. పార్వతి, హెచ్ఓ డిఎంహెచ్ఓ డా. గీతాగోవిందం, సికెఆర్ఆర్ సిఎస్‌డిసి శ్రీదేవి, డ్వామా పిడి యువసేన జివి. సూర్యనారాయణ, డిపిఓ నాగేశ్వర్ నాయక్,మున్సిపల్ కమిషనర్ బాపిరాజు, ఆర్ అండ్ బి ఆర్ డబ్ల్యు ఎస్ శ్రీనివాసరావు, శివప్రసాద్, సర్వే భూ రికార్డుల ఏడి మనిషా త్రిపాఠి, ఏపీ ఎంఐసి పిడి విజయలక్ష్మీ, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. పద్మావతి తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో ప్రజా పరిష్కార వేదిక

విశాలాంధ్ర-పెడన: పెడన పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ కమిషనర్ బైగాని వెంకటరామయ్య ప్రజా పరిష్కార వేదిక నిర్వహించారు. మున్సిపల్ గెజిట్లో నిబంధనలకు అనుగుణంగా మేము పాట యందు పాల్గొని షాపులు అద్దెకు షాపులు పెట్టుబడి పెట్టుకొని వ్యాపారాలు కొనసాగడం జరుగుచున్నదని కానీ కొంతమంది గెజిట్లు చేయకూడదు అని చెప్పిన (హోటల్) వ్యాపారాలను చేయడమే కాక పార్కింగ్ ప్రదేశాలను కూడా ఆక్రమించుకొని మా వ్యాపారాలకు ఇబ్బంది కలిగిస్తున్నారు. దానివల్ల మా వ్యాపారాలు కొనసాగక ఇబ్బంది పడుతున్నామని మున్సిపాలిటీ చెల్లించడానికి వ్యాపారాలు లేక అప్పులు చేసి కట్టవలసిన పరిస్థితి ఏర్పడుతుందని మహాత్మా గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారులు, వివి జనార్దన్ రావు, పి శివ నాగరాజు, కే లక్ష్మణరావు, వాహెబ్ ఖాన్, బెజవాడ నాగరాజు, కమ్మగంటి వెంకటేశ్వరరావు ప్రజా పరిష్కార వేదికలు కమిషనర్ కు వినతి పత్రం అందించారు. మరియు కేతన రజిని భర్త రామకృష్ణ కుళాయి కనెక్షన్ లేకుండా డిమాండ్ వచ్చుచున్న%ఱ%దని రద్దు చేయమని,భూసణి.జయ దుర్గ, డెత్ సర్టిఫికెట్ కొరకు,ఉమ్మిటి. షణ్ముఖరావు, ఉమ్మిటి. సుబ్రహ్మణ్యం మరియు ఉమ్మిటి గౌరమ్మ డెత్ సర్టిఫికెట్ కొరకు, ఎస్ ఎన్ వంశీ మెట్ల పూర్ణ చంద్రరావు కాలనీ డ్రైనేజీ విషయంపై,పరస దొంతు మహాలక్ష్మి డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ కొరకు, బందారులంక పున్నయ్య డెత్ సర్టిఫికెట్ కొరకు ప్రజా పరిష్కార వేదికలో కమిషనర్ కు వినతి పత్రాలు అందించారు.

చిరువ్యాపారులపై కనికరం చూపండి

విశాలాంధ్ర-గుడివాడ : 25 సంవత్సరాల నుండి టైలరింగ్ వీధిలో జీవనం సాగిస్తున్న టైలర్లు, చిరువ్యాపారులకు ఇబ్బందిగా ఉన్న పాత తాజ్‌మహల్ హోటల్ ఎదురుగా ఉన్న రొడ్డుపై పెట్టిన దిమ్మల వల్ల అనేక అర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నట్లు దయచేసి వాటిని తొలగించాలని 33వ వార్డు టిడిపి ఇన్‌చార్జి కోడూరి ప్రభు, టైలర్ అసోసియేషన్ అధ్యక్షుడు లంకపల్లి లాజర్, వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకుడు లొయ ఈశ్వరవెంకటేశ్వరరావు, గడ్డం శ్రీనివాసరావులు అవేదన వ్యక్తం చేశారు. సోమవారం స్థానిక టైలరింగ్ వీధికి అడ్డంగా పోలీసులు ఏర్పాటు చేసిన దిమ్మల వద్ద నిరసన వక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో ప్రధాన హిందు దేవాలయంల్లో ప్రధాన దేవాలయం శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థానంకు వెళ్ళే రాహదారి, సూమర్ 100 కుటుంబాలకు చెందిన టైలర్లు, చిరువ్యాపారుల అవేదన డియస్‌పి అర్ధం చేసుకోవలన్నారు. ట్రాఫిక్ నియత్రన పేరుతో ఇలా రోడ్డు మధ్యలో ఉన్న రాహదారికి అడ్డంగా దిమ్మలను ఏర్పాటు చేయడం వల్ల మేము వ్యాపారలు లేకా, గతంలో వచ్చే వినియోగదారులు నేడు రాకపోవడం అర్ధికంగా ఇబ్బందులు పడుతున్నమన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ నిరసనలో వెలగల నాగేశ్వరరావు, ఎం.ఆర్ మోహనరావు, జె.సత్యనారాయణ, అలమూరి మురళీకృష్ణ, తాడేపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పెడన ఘటన పరిష్కరించండి

విశాలాంధ్ర-అవనిగడ్డ : పెడనలో జరిగిన సంఘటనను సున్నితంగా పరిష్కరించాలని కృష్ణాజిల్లా మాలమహనాడు అధ్యక్షులు దోవా గోవర్ధన్ అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ విగ్రహ విషయంలో నెలకొన్న వివాదంపై సంబంధిత అధికారులు ఇరువర్గాల పట్ల స్నేహ పూర్వక వాతావరణాన్ని కల్పించి సమస్యను పూర్తిగా పరిష్కరించాలని కోరారు. విగ్రహ విషయంలో రాజకీయ నాయకుల దోక్యం తగదని, ఈ వివాదాన్ని పార్టీలకు ఆపాదించే ఆలోచన విరమించుకోవాలన్నారు. చట్టానికి వ్యతిరేకంగా న్యాయస్థానాలను దిక్కరిస్తూ భారత రాజ్యాంగ నిర్మాతకు అవమానం కలిగే విధంగా వ్యవహరించిన వారికి దాని పర్యావసనం ఏ విధంగా ఉంటుందో అధికారులే తెలియజేయాలన్నారు. అవగాహన లేమితో నిమ్మన వెనుకబడిన సామాజిక వర్గాల ఐక్యతను విచ్ఛిన్నం చేసే సంఘ విద్రోహులకు కనువిప్పు కలిగేలా ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని దోవా కోరారు. స్థానిక ఇరువర్గాల ప్రజలు న్యాయస్థానాలపై నమ్మకం ఉంచి చట్టాలను గౌరవించి ముందుకు నడవాలని భారత రాజ్యాంగ నిర్మాతను అవమానించే చర్యలు మానుకోవాలని ఇరువర్గాలకు పిలుపునిచ్చారు.

పారిశుద్ధ్య పనులు వేగవంతం : కమిషనర్

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణంలోని పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ బైగాని వెంకటరామయ్య, సోమవారం ఉదయం పరిశీలించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలపై ప్రధాన రోడ్లు, హెూటల్లు, రోడ్డు మార్జిన్లు, వెంబడి పిచ్చి మొక్కలను శుభ్రం చేయించి సూచనలు చేశారు, బంటుమిల్లి రోడ్డు, వెటర్నరీ హాస్పిటల్ ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపది కను పరిశీలించి ప్రజలకు ఎటువంటి అంటూ వ్యాధులు ప్రబలకుండా వర్షాలతో దుర్గంధం వెదజల్లుతున్న ప్రాంతాల్లో సున్నం చల్లించి పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. ఆయనతోపాటు సచివాలయాల శానిటేషన్ కార్యదర్శులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం అవురుపూడి గ్రామ సచివాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక'(మీకోసం)లో సచివాలయ కార్యదర్శి శిరీష కు ఉపాధి హామీ కార్మికులు తమడిమాండ్లపరిశీలనకై వినతి పత్రం అందజేశారు. ఉపాధి హామీ కార్మికులు ఈ వేసవి కాలంలో పనిచేసిన 8 వారాల పనికి రావాల్సిన బకాయి వేతనాలు ఇప్పటివరకు ఒక రూపాయి కూడా ప్రభుత్వం నుంచి రాలేదని , వేతనాలు రాకపోవడంతో తినడానికి ఇబ్బంది పడుతున్నామని , రావాల్సిన బకాయిలు వెంటనే ఇప్పించటానికిచర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా ఉపాధి కార్మికులకు ఉపాధి కూలీల పెండింగ్ వేతనాన్ని వెంటనే చెల్లించి , కనీస వేతనం రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని, ప్రతి కుటుంబానికి 200 పని దినాలు కల్పించాలని, ఉపాధి హామీ పథకానికి వ్యవసాయాన్ని అనుసంధానం చేయరాదని, చేసిన పని దినానికి పే స్లిప్పులు తమకు ఇవ్వాలని, గ్రామపంచాయతీ అధికారులు ప్రతిపాదించిన ప్రతిపనిని ఆమోదించిపని చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కౌ లు రైతు సంఘం కృష్ణాజిల్లా కార్యదర్శి శీలం నారాయణ డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కార్మికులు మేడిశెట్టిపాండు రంగారావు, జొన్నలగడ్డ భాస్కరరావు, ఏనుగు కుమారి, మేడిశెట్టి మోహన్ రావు, తలుపుల రవికుమార్, మెరుగుమాల శివ, బండి శివ బాబు, నాగమణి, నాగులపాటిపాప, రత్తయ్య, ఎం సుజాత, ఎం సీతామాలక్ష్మి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల నమోదును ప్రశ్నించిన ఎంపీ బాలశౌరి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : విద్యలో బాలికల నమోదు రూ.2 కోట్లు దాటిందనేది నిజం కాదా? అయితే దాని వివరాలు రాష్ట్రాల వారీగా ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ...? దేశంలో ఉద్యోగాలు, ప్లేస్‌మెంట్ కోసం ఉన్నత విద్యను పూర్తిచేసిన బాలికల డేటాను ప్రభుత్వం సంకలనం చేసిందా ? అయితే దాని వివరాలు రాష్ట్రాల వారీగా మరియు...? ఉన్నత విద్యను పూర్తి చేసిన బాలికలకు ప్రభుత్వం ఇంటర్న్‌షిప్‌లను ఏవిధంగా సులభతరం చేస్తుంది ? అనే విషయాలను వివరించమని సోమవారం ఢిల్లీలో ప్రారంభమైన్న పార్లమెంట్ సమావేశంలో కేంద్ర విద్యాశాఖ మంత్రిని ఎంపి బాలశౌరి ప్రశ్నించారు. దానికి సమాధానంగా కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి డా. సుంకతా మజుందార్ తెలిపిన విధంగా రాత పూర్వకసమాధానం ఇచ్చి ఉన్నారు. సర్వే ప్రకారం 2014 15 సంవత్సరం లో 1.57 కోట్లు ఉన్న బాలికల సంఖ్య 32 శాతం వృద్ధి రేటుతో 2021 22 సంవత్సరానికి 2.07 కోట్లుగా పెరిగినట్లు తెలిపారు.

పోస్టింగ్‌ల కోసం..
ఖాకీల కాకాలు..!

- విజయవాడ నార్త్, సెంట్రల్, వెస్ట్ జోన్ ఏసీపీలుగా టీడీపీ నేతల బంధువులు
- ఖరీదైన స్టేషన్ల కోసం పట్టుబడుతున్న సీనియర్ ఇన్‌స్పెక్టర్లు
- పటమట, మాచవరం కోసం చౌహాన్, పవన్ కిశోర్, కృష్ణలంకకు రామ్‌కుమార్, కాశీవిశ్వనాథ్ యత్నాలు
- గవర్నర్‌పేట కోసం ముత్యాల సత్యనారాయణ, ఇబ్రహీంపట్నంకు కొండలరావు ప్రయత్నాలు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం) : ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్‌లో పోస్టింగ్‌ల కోసం అధికారులు క్యూ కడుతున్నారు. రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో పలువురు డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు కమిషనరేట్‌లో పోస్టింగ్‌ల కోసం రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకుంటు న్నారు. ఇప్పటికే పలువురు అధికారులు తమ గాడ్‌ఫాదర్‌ల దర్శనం చేసుకుని తమకు కావాల్సిన జోన్‌లు, పోలీస్ స్టేషన్ల జాబితాను అందజేసినట్లు సమాచారం. ముఖ్యంగా కమిషనరేట్ పరిధిలోని విజయవాడ నగరంలో పోస్టింగ్‌ల కోసం తీవ్ర పోటీ నెలకొంది. నగరంలోని స్టేషన్లలో కాసుల వర్షం కురిపించే స్టేషన్లకే పలువురు సీనియర్లు పట్టుబడుతుండటం చర్చనీయాంశంగా మారింది. దీనికితోడు ఏసీపీ పోస్టుల కోసం అధికార టీడీపీ సీనియర్ నేతల కుటుంబ సభ్యుల పేర్లు దాదాపు ఖరారైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న అధికారులు ఎన్నికల బదిలీలలో భాగంగా నగరానికి రాగా, ఏలూరు రేంజ్‌లో ఉన్న అనేకమంది అధికారులు విజయవాడ నగరంలోని స్టేషన్లలో పోస్టింగ్‌ల కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. నగరంలో కీలకమైన విజయవాడ నార్త్ జోన్ ఏసీపీగా డీఎస్‌వీ ప్రసాద్ పని చేస్తుండగా, ఆ పోస్టునకు సీనియర్ అధికారి రాజారావు ప్రయత్నిస్తున్నారు. ఆయన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్యకు స్వయానా అల్లుడే కావడంతో, ఆయన పోస్టింగ్ దాదాపుగా ఖరారు అయినట్టే. అలాగే విజయవాడ పశ్చిమ కోసం గతంలో విజయవాడ నగరంలో పలు స్టేషన్లలో ఇన్‌స్పెక్టర్‌గా పని చేసిన దామోదరరావు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక విజయవాడ సెంట్రల్ ఏసీపీ పోస్టింగ్ కోసం సీనియర్ అధికారి శ్రావణ్‌కుమార్ ప్రయత్నాలు చేస్తున్నారు. వారితో పాటు మారుతిరావు, ధర్మేంద్ర పేర్లు వినిపిస్తున్నాయి.

పోటీలో సీఐలు

అలాగే విజయవాడ నగరంలోని కీలకమైన పోలీస్ స్టేషన్ హౌస్ అధికారుల (ఇన్‌స్పెక్టర్) పోస్టింగ్‌లకు కూడా తీవ్ర పోటీ నెలకొంది. గత ప్రభుత్వంలోనూ కీలకంగా వ్యవహరించిన అధికారులుసైతం, అధికార టీడీపీ నేతల మద్దతుతో కీలకమైన స్టేషన్లను దక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. విజయవాడ నగరంలో అత్యంత కీలకమైన పటమట, మాచవరం పోలీస్ స్టేషన్‌ల కోసం సీనియర్ ఇన్‌స్పెక్టర్ చౌహన్, పవన్ కిశోర్ పోటీ పడుతున్నారు. అలాగే గవర్నర్‌పేట స్టేషన్ కోసం ప్రస్తుతం ఇబ్రహీంపట్నం స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ముత్యాల సత్యనారాయణ పట్టుబడుతున్నారు. వాస్తవానికి ఆయన తనకు సత్యనారాయణపురం స్టేషన్ కావాలంటూ ఉన్నతస్థాయిలో సిఫార్సు చేయించుకున్నట్లు సమాచారం. అయితే, గతంలో ఆయన సత్యనారాయణపురంలో ఎస్ఐగా, సీఐగా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ నేపథ్యంలో ఆ స్టేషన్‌కు బదులుగా గవర్నర్‌పేట కావాలని పట్టుబడుతున్నట్లు తెలిసింది. అలాగే గతంలో ఇక్కడ పలు హోదాలలో పని చేసిన రామ్‌కుమార్, కాశీ విశ్వనాథ్ కృష్ణలంక స్టేషన్‌కు పోటీ పడుతున్నారు. పటమట, మాచవరం, సత్యనారాయణపురం, గవర్నర్‌పేట, కృష్ణలంక పోలీస్ స్టేషన్లలో పని చేస్తే అదనపు ఆదాయం వస్తుందనే ఉద్దేశంతో అనేక మంది ఆ స్టేషన్ల కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందుకోసం రాజకీయ పలుకుబడిని ఉపయోగించుకోనుండటం గమనార్హం. ఇక వన్‌టౌన్ స్టేషన్ సీఐగా ప్రస్తుతం భవానీపురం ఎస్‌హెచ్‌ఓగా ఉన్న ఉమామహేశ్వరరావు పేరు దాదాపు ఖరారైంది. టూ టౌన్ స్టేషన్ మైనారిటీలకు దక్క ఛాన్స్ ఉంది. అజిత్ సింగ్‌నగర్ స్టేషన్‌కు నగరంలోనే పనిచేసిన ఇన్‌స్పెక్టర్ ప్రయత్నిస్తుండగా, నున్న రూరల్‌లో ప్రస్తుతం ఉన్న దుర్గా ప్రసాద్ కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. విజయవాడ వెస్ట్‌జోన్‌లో అత్యంత కీలకమైన ఇబ్రహీంపట్నం స్టేషన్‌కు సీనియర్ ఇన్‌స్పెక్టర్ కొండలరావు పేరు పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది.

విద్యార్థులు బోధన ప్రాకరణాల ప్రదర్శన

విశాలాంధ్ర-తిరువూరు : పాఠశాల, సోమవారం లక్ష్మీపురంలో శిక్షా సప్తాహ్ కార్యక్రమం జరుపుకున్న విద్యార్థులు జాతీయ విద్యావిధానం అమలులో వచ్చి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు పాఠశాల లో బోధనోపాకరణాల ప్రదర్శన జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు తయారు చేసిన గణిత మోడల్స్, తేలికగా అక్షరాలు నేర్చుకొనే మోడల్,సూక్ష్మదర్శిని మోడల్, స్వయం అభ్యసన చార్ట్ లు ,మోడల్ పవర్ స్టేషన్ తదితర వాటిని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం యం.హరికృష్ణ, ఉపాధ్యాయులు సుజాతకుమారి, పద్మలత, లక్ష్మీ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
ఎన్టీఆర్ జిల్లా

డిపాజిటర్లకు డబ్బులు చెల్లించండి

- ఇక జాప్యం చేస్తే సహించేది లేదు
- బ్యాంక్ అప్పులు ఇచ్చినవారి ఆస్తులు వేలం వేయండి
- దుర్గా కోఆపరేటివ్ బ్యాంక్ నిర్వాకంతో వేలాది మందికి ఇబ్బందులు
- డిపాజిటర్ల సమస్యలపై ఎంపీ, ఎమ్మెల్యేలు జోక్యం చేసుకోవాలి
- సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ(వన్‌టౌన్): 'మీ బ్యాంక్ నుంచి అప్పులు తీసుకుని తిరిగి చెల్లించనివారి ఆస్తులను వేలం వేయండి.. డిపాజిట్‌దారుల సొమ్ము వడ్డీతో సహా చెల్లించండి.. ఇక జాప్యం చేస్తే సహించేది లేదు...' అని ది దుర్గా కోఆపరేటివ్ బ్యాంక్ ప్రతినిధులను సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు హెచ్చరించారు. సోమవారం కొత్తపేట లెనిన్‌భవన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన ది దుర్గా కోఆపరేటివ్ బ్యాంక్‌పై నమ్మకంతో రిక్షా కార్మికుడి నుంచి రిటైర్డ్ ఉద్యగుల వరకు అన్ని వర్గాల ప్రజలు దాదాపు 10 వేల మంది రూ.40కోట్ల మేర డిపాజిట్లు చేశారని చెప్పారు. ఇందులో రూ.5వేల నుంచి రూ.10లక్షలకు పైగా డిపాజిట్ చేసినవారు ఉన్నారని తెలిపారు. పిల్లల చదువు కోసం, పెళ్లిళ్ల కోసం, వైద్య ఖర్చుల కోసం, వృద్ధాప్యంలో ఆసరాగా ఉంటాయని డిపాజిట్ చేసుకున్న డబ్బులను రెండేళ్లుగా బ్యాంక్ వారు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. కష్టపడి పైసా పైసా దాచుకున్న డబ్బులు చేతికందక కస్టమర్లు నానా ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కనీసం ఆస్పత్రుల బిల్లులకు కూడా డబ్బులు లేక అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బ్యాంక్ పాలకవర్గం ఇష్టానుసారంగా వ్యవహరించి సుమారు 1,500 మందికి రూ.250 కోట్ల వరకు హౌసింగ్, ఇతర లోన్లు ఇచ్చిందని తెలిపారు. ఆ లోన్లను రికవరీ చేయడంలో ఘోరంగా విఫలమవడంతో రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏకంగా దుర్గా కోఆపరేటివ్ బ్యాంక్ కార్యకలాపాలపై ఆంక్షలు విధించిందని వివరించారు. రుణాలు తీసుకుని చెల్లించకుండా డిఫాల్టర్లు మారిన వారి ఆస్తులను వేలం వేయాలని 2002లోనే సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందని, అయినా దుర్గా కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. డిఫాల్టర్లకు ఎందుకు సరైన పద్ధతిలో నోటీసులు ఇవ్వడం లేదని, వారి ఆస్తులను వేలం ఎందుకు వేయడం లేదని ప్రశ్నించారు. తక్షణమే డిఫాల్టర్ల ఆస్తులను వేలం వేసి ఆ డబ్బులను డిపాజిటర్లకు వడ్డీతో సహా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇక బ్యాంక్ నిర్వాహకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కమ్యూనిస్టు పార్టీ చూస్తూ ఊరుకోదని, డిపాజిట్‌దారులతో కలిసి పెద్ద ఎత్తున ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతుందని ప్రకటించారు. దుర్గా కోఆపరేటివ్ బ్యాంక్ వ్యవహారంపై విజయవాడ ఎంపీ, నగర ఎమ్మెల్యేలు జోక్యం చేసుకుని అవకాశం ఉన్న మేరకు ఆర్‌బీఐ అధికారులతో చర్చలు జరిపి తక్షణమే డిపాజిట్‌దారులకు డబ్బులు చెల్లించేలా చూడాలని కోరారు. ది దుర్గా కోఆపరేటివ్ బ్యాంక్ ఖాతాదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యాన వన్‌టౌన్ రమణయ్య కూల్ డ్రింగ్స్ షాపు సెంటర్‌లో ఉన్న ఆ బ్యాంక్ మెయిన్ బ్రాంచ్ వద్ద బాధితులు ధర్నా చేశారు. సీపీఐ నగర నాయకులతో కలిసి జి.కోటేశ్వరరావు ధర్నా చేస్తున్న వారి వద్దకు వెళ్లి వారికి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శులు లంక దుర్గారావు, నక్కా వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

కులగణన-జనగణన చేపట్టాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల రిజర్వేషన్ల అమలులో ఎ.పి.లో దశాబ్దాల కాలం నుండి జరుగుచున్న సామాజిక అన్యాయం, సామాజిక అసమానతలను సత్వరమే సరిచేసి అందరికీ సమన్యాయం చేసి, సమాన అవకాశాలు కల్పించాలి అని సోషల్ జస్టిస్ ఫోరమ్ రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం గాంధీనగర్లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఫోరమ్ చైర్మన్,హైకోర్టు న్యాయవాది యర్రాకుల తులసీరామ్ యాదవ్ రాష్ట్ర కన్వీనర్ రావి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల రిజర్వేషన్ల అమలులో దశాబ్దాల కాలం నుండి కొన్ని సామాజిక వర్గాలవారికి తీవ్రమైన సామాజిక అన్యాయం,మరి కొన్ని సామాజికవర్గాలకు అత్యధిక ప్రయోజనాలను పొందుతున్నారన్నారు. కొన్ని సామాజిక వర్గాలవారు రోజు రోజుకీ ముందుకు వెళ్ళుతుండగా, మరికొన్ని సామాజిక వర్గాల వారు రోజురోజుకీ వెనుకకు నెట్టివేయబడుచున్నారు.ఈ సామాజిక అన్యాయాన్ని,ఈ సామాజిక అసమానతలను సత్వరమే సరిచేసి అందరికీ సమాన అవకాశాలు కల్పించే విధంగా నూతన ప్రజాప్రభుత్వం సమన్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ఛైర్మన్ కోటిపల్లి అయ్యప్ప,తదితరులు పాల్గొన్నారు.

పాయింట్‌మెన్‌కు 'మ్యాన్ ఆఫ్ ది మంత్' సేఫ్టీ అవార్డు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విధి నిర్వహణలో అప్రమత్తతో ఉంటూ రాబోతున్న ప్రమాదాన్ని తక్షణం గుర్తించి సకాలంలో చర్యలు తీసుకున్న విజయవాడ డివిజన్‌లో అసిస్టెంట్ పాయింట్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్న ఒక ఉద్యోగికి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ "మ్యాన్ ఆఫ్ ద మంత్" సేఫ్టీ అవార్డులను జీఎం అరుణ్ కుమార్ జైన్ అందజేశారు. సోమవారం రైల్ నిలయం నుండి ప్రిన్సిపల్ హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్-ఆరు డివిజనల్ రైల్వే మేనేజర్లు (డిఆర్‌ఎంలు) కార్యాలయాల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. జీఎం భద్రత, సమయపాలన,సరుకు రవాణా లోడింగ్ పనితీరును క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ముఖ్యంగా భద్రతపై దృష్టిని మరింత మెరుగుపరచడానికి ఫీల్డ్ సిబ్బందితో మరింత పరస్పర చర్య చేయాలని అధికారులను ఆదేశించారు. రైలు సర్వీసుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని డివిజనల్ రైల్వే మేనేజర్లందరికీ సూచించారు.అనంతరం డివిజన్‌లో సేఫ్టీ అవార్డులను పొందిన వారిని అభినందించారు. లోకో పైలెట్ వ్యాగన్‌ను తనిఖీ చేసి తలమంచికి 30 కి.మీ లూప్‌లైన్‌లో నిలిపివేసి బోగిని వేరు చేయటం జరిగింది.ప్రమాదం జరగకుండా కాపాడినందుకు ఈ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా ఆయనను విజయవాడ డిఆర్‌ఎం నరేంద్ర ఎ పాటిల్ అభినందించారు.

డివైడర్ తొలగించిన వారిపై చర్యలకు డిమాండ్

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: ఆక్రమణలకు అడ్డుగా మారటంతో రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన డివైడర్‌ను తొలగించిన బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ(ఎంఎల్)లిబరేషన్ రాష్ట్ర నాయకుడు డి.హరినాథ్ డిమాండ్ చేశారు. ధ్వంసమైన డివైడర్‌ను ఆయన పరిశీలించి, అనంతరం మాట్లాడారు. ఆక్రమణల కారణంగా రహదారి ఇరుగ్గా మారితే డివైడర్ తొలగించే ఆలోచన వింతగా ఉందన్నారు. విస్సన్నపేట పట్టణంతో సహా పలు ప్రాంతాల్లో రహదారి మార్జిన్ల ఆక్రమణలను కాపాడేందుకు డివైడర్లు తొలగించే చర్యలు చేపడతారా అని ఆయన ప్రశ్నించారు.

గుంటూరు నుంచి గన్నవరం విమానాశ్రాయానికి ఆర్టీసీ బస్సులు నడపాలి

విశాలాంధ్ర-విజయవాడ: గుంటూరు నుంచి విజయవాడ మీదుగా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయానికి ఆర్టీసీ ఏసీ, నాన్ ఏసీ బస్సులను నడపాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ పరిషత్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు సోమవారం విజయవాడలోని బస్ భవన్‌లో ఏపీఎస్‌ఆర్టీసీ అదనపు కమిషనర్ చంద్రశేఖర్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. గన్నవరం విమానాశ్రయానికి సామాన్య ప్రయాణికులు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సులు లేకపోవడం దేశ, విదేశాల ప్రయాణికులు, విమానాశ్రయంలో పనిచేసే సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో బస్సు నడిచేదని, తర్వాత కాలక్రమంగా బస్సును ఆపేశారని చెప్పారు. ఉదయం, సాయంత్రం వేళ్లలో ఢిల్లీ వెళ్లే వారికి, అక్కడి నుంచి వచ్చే ప్రయాణికులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. భద్రత పరంగా కూడా పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు విధానం వలన మహిళలకు చాలా సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ అంశంపై స్పందించిన అదనపు కమిషనర్ చంద్రశేఖర్ తప్పకుండా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిలకా వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ చిలకా ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం ఇవ్వాలి

విశాలాంధ్ర-విజయవాడ: స్థానిక వాంబే కాలనీలోని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని డాక్టర్ జేడీఎం ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను రాష్ట్రీయ బాలల స్వస్థ (ఆర్‌బీఎస్కెఏ) కార్యక్రమ జిల్లా సమన్వయకర్త డాక్టర్ జి.మాధవి సోమవారం తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహారం, ఐరన్ మాత్రల పంపిణీ తదితర రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అతిసార నివారణపై అవగాహన కల్పించారు. ఈ సీజన్‌లో నీరు, ఆహార పదార్థాలు కలుషితం కావటం, వ్యక్తిగత పరిశుభ్రత, పాటించకపోవటం వలన వాంతులు, విరేచనాలు అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వాంబేకాలనీ పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ భూక్య నరేంద్ర నాయక్, ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై గుంతలు పూడ్చివేత

విశాలాంధ్ర-కంచికచర్ల : ఊపిరి పీల్చుకున్న కంచికచర్ల ప్రజలుఇటీవల కురిసినభారీ వర్షాల కారణంగా ఆర్టీసీ బస్టాండ్ దగ్గర నుంచి భావన థియేటర్ వరకు రోడ్లన్నీ మోకాటి లోతు గుంతల లో వర్షపు నీరు నిలిచిపోవడంతో రాక పోకలకు ప్రయాణికులు విద్యార్థులు ఉద్యోగస్తులు పలురకాల ఇబ్బందులు పడుతున్నారని నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య దృష్టికి రావడంతో ఈ సంఘటన పై ఆవర్షపు గుంతలనుపూడ్చివేయమని కోగంటి బాబుకు ఎమ్మెల్యే తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశానుసారం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు బస్టాండ్ సెంటర్ నుంచి భావన థియేటర్ వరకు రోడ్లపై పైబడిన వర్షపు గుంతలను 6 టిప్పర్ల ద్వారా తన సొంతనిధులు వెచ్చించి జి ఎస్ పి కలిపిన డస్టును ఆ గుంతలను సోమవారం పూడ్చి వేయించడం జరిగినదని మీడియాకు తెలియజేశారు.ఈ సందర్భంగా టిడిపి మండల పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నియోజకవర్గాన్ని పరిపాలించిన పాలకు లు కంచికచర్ల అభివృద్ధికి పూర్తిగా వైఫల్యం చెందారని కోగంటి అన్నారు. బురద మయంగా మారిన రోడ్లను వెంటనే మరమ్మతులు నోచుకోవటంతో గ్రామ ప్రజల తో పాటు పలు వాహనదారులు నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో పాటు కోగంటి బాబుకు కృతజ్ఞతలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండలపార్టీ అధ్యక్షులు కోగంటి బాబు, సీనియర్ టిడిపి నాయకులుగుత్తరత్నం, తాడపనేని లక్ష్మణరావు, గుర్రం రామ కృష్ణ,గుత్తా ఓంకార్,వేమ వెంకట్రావు, వేమా కిషోర్,గువ్వల సత్యనారాయణ, రొంపిచర్ల శ్యాము,బాణావత్ సైదులు, నల్ల నాగుల అరుణ,వాసు బర్రె,వల్లేపు శ్రీనివాసరావు, (డీలరు)జాలయ్య, గువ్వల శ్రీను,వేల్పుల శివ,గుడిపూడి వెంకటరావు,తదితరులు పాల్గొన్నారు.

మెస్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి: ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర-విజయవాడ: సంక్షేమ సవతి గృహాల్లో ఉంటున్న విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష, కార్యదర్శులు రంజిత్, జగదీష్‌లు డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా సోమవారం పాయికాపురంలో ఉన్న ఎస్సీ బాలికల ఎస్సీ వసతి గృహంను ఏఐఎస్ఎఫ్ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో నాయకులు సందర్శించారు. వారు మాట్లాడుతూ ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉన్న మెస్ బిల్లులు, కాస్మోటిక్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. శిథిలావస్థలో ఉన్న భవనాలకు మరమ్మతులు చేయాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ బిల్లులు పెంచే విధంగా బాలికలకు కావాల్సినన్ని శానిటరీ ప్యాడ్లు అందించే విధంగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర సహాయ కార్యదర్శి అయ్యప్ప, కార్యవర్గ సభ్యులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కాపు కార్పొరేషన్‌ను బలోపేతం చేయండి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : అమరావతి రాష్ట్ర కాపునాడు సంఘం గౌరవ అధ్యక్షులుగా నరహరశెట్టి సత్య నారాయణను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు (కబడి శీను) తెలిపారు.సోమవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సత్యనారాయణకు నియమాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కబడ్డీ శ్రీను మాట్లా డుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షలు అందజేస్తున్నామన్నారు. ఎన్నికల సమయంలో కాపులకు ఇచ్చిన హామీలను సత్వరం అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గౌరవ అధ్యక్షులుగా నియమితులైన నరహరశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ తనకు ఈ పదవి అప్పగించినందుకు కాపునాడు సంఘం నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీలు గంటా పణి కుమార్,వీర్ల జ్యోతి బాసు,జొన్నలగడ్డ రవీంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాప్రతిరావుకు ఘన సత్కారం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): గురు పౌర్ణమి, పేరెంట్స్ డే పురస్కరించుకుని బి ఆర్ టి యస్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో శాతవాహన కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ గుండారపు ప్రజాపతి రావు ఘనంగా సత్కరించారు. వాకర్స్ క్లబ్ డిప్యూటీ గవర్నర్ డాక్టర్ బ్రహ్మ దేశం వసంత్ కుమార్,వాకర్స్ క్లబ్ రీజినల్ కార్యదర్శి కొండాయ గుంట రాము,విరంకి గోకర్ణేశ్వర రావు,జోన్ చైర్మన్ గుర్రం ఏడు కొండలు,డాక్టర్ సుభాషిణి పాల్గొని ప్రజాపతి రావు విద్యార్థులకు ఆ రోజుల్లో విద్యార్థుల విద్యాఅభివృద్ధికి తోడ్పాటును గుర్తు చేసుకున్నారు.

మెదడు వ్యాధులపై అప్రమత్తం

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : మెదడు వ్యాధులపై అవగాహన కలిగి ఉండటంతో ఆటు వ్యాధి నియంత్రణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రైల్వే హాస్పిటల్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. సౌరిబాల సూచించారు. 'ప్రపంచ మెదడు దినోత్సవం' సందర్భంగా సోమవారం రైల్వే హాస్పిటల్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎంఎస్ మాట్లాడుతూ సమాజంలో నివారణ చర్యలను ప్రోత్సహించడానికి ఒక ముఖ్యమైన అడుగు. మెదడు రుగ్మతలు ప్రపంచంలో అత్యంత ఖరీదైన వ్యాధులలో ఒకటి వైకల్యం, మరణాలకు ప్రధాన కారణం అయినప్పటికీ, ఇతర వ్యాధులతో పోలిస్తే నివారణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.ప్రధాన వ్యక్తగా రమేష్ హాస్పిటల్ నుండి విచ్చేసిన న్యూరోఫిజిషియన్. డా. పి.బి. ప్రశాంత్ బాబు మాట్లాడుతూ మెదడు ఆరోగ్యం, స్ట్రోక్, మూర్ఛ,చిత్తవైకల్యం వంటి నరాల సంబంధిత రుగ్మతల యొక్క క్లిష్టమైన అంశాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.మెదడు సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి సరైన పోషకాహారం, తగినంత నిద్ర,ధ్యానం,స్క్రీన్ సమయాన్ని పరిమితం చేయడం వంటి జీవన శైలి మార్పులతో సహా నివారణ వ్యూహాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎసి ఎంఎస్ డాక్టర్ ఎం. జైదీప్,తదితరులు పాల్గొన్నారు.

బ్యాగుల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ: సామాజిక సేవా కార్యక్రమాలే ధ్యేయంగా ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ ముందడుగు వేస్తుందని క్లబ్ నూతన అధ్యక్షురాలు డాక్టర్ పి.రేవతి అన్నారు. నగరంలోని ఎస్ఏసి కళ్యాణ మండపంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ విజయవాడ ఈస్ట్ నూతన కార్యవర్గం బాధ్యతలు చేపట్టటం జరిగింది. 2024-25 సంవత్సరానికి గాను కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపికైయింది. నూతన అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ పి.రేవతితో పాటు, ప్రధాన కార్యాదర్శిగా డాక్టర్ డి.అరుణ, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. పూర్వ అంతర్జాతీయ కోశాధికారి సరిత ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా శారీరిక, మానసిక వికలాంగులైన 175 విద్యార్థులకు డాక్టర్ పి. రేవతి ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణి చేశారు.

బయాలజీ ఉపాధ్యాయుల డైరీ ఆవిష్కరణ

విశాలాంధ్ర-విజయవాడ: జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో పని చేస్తున్న బయాలజీ ఉపాధ్యాయుల కోసం బయలాజికల్ సైన్స్ టీచర్స్ ఫారం ప్రత్యేకంగా రూపొందించిన డైరీని జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి యూవీ.సుబ్బారావు సోమవారం ఆవిష్కరించారు. స్థానిక సీవీఆర్ ఎంపీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు అవసరమైన సమాచారాన్ని పొందుపర్చటాన్ని అభినందించారు. పాఠ్యప్రణాళిక, ప్రశ్నాపత్రాల తయారీ, ప్రాజెక్టుల రూపకల్పన తదితర అంశాలపై ఉపాధ్యాయులకు మంచి అవగాహన ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఎంఈఓ-1 సాంబశివరావు, ఎంఈఓ-2 విజయ రామారావులతో పాటు ఫోరం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డాక్టర్ మామిడి శ్రీనివాస్ రావు, నాగరామారావు, గౌరవ అధ్యక్షులు వీటీఆర్ నెహ్రూ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్‌వీ సుబ్రమణ్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు తీసుకోవాలి

విశాలాంధ్ర-కంచికచర్ల: గత కొద్ది రోజులుగా నిరంతరంగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రజలకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈవో పిఆర్ అండ్ ఆర్ డి బి. శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, కంచికచర్ల ఎంపీడీవో ఆధ్వర్యంలో స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ లో భాగంగా గ్రామాలలో మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో అవగాహన ర్యాలీలు, మానవహారాల ద్వారా ప్రజలను చైతన్య పరిచినట్లు శ్రీనివాసరావు తెలిపారు. ఇంటింటికీ వెళ్లి కాచి చల్లార్చిన పరిశుభ్రమైన నీటిని త్రాగాలని, టాయిలెట్లు ఉపయోగించినప్పుడు చేతులు పరిశుభ్రపరచుకోవాలని అవగాహన కల్పిస్తూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.దోమలు ఈగల వ్యాప్తిని అరికట్టేందుకు కాలువలలో నీరు పారె విధంగా చూడాలని, పరిసరాలను పరిశుభ్రపరుచుకోవాలని సూచించారు.పంచాయితీ సిబ్బంది తమ పరిధిలో ఇళ్ల మధ్య మురుగు నీరు నిల్వ ఉండకుండాచూసుకోవాలని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలని సూచించారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు పై స్థానికులకు అవగాహన కల్పించారు. మురుగు నీరు నిలువ ఉన్న ప్రదేశాల్లో బ్లీచింగ్ సున్నం చల్లించారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శులు,పంచాయతీ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు, ఎ ఎన్ ఎం లు, యం ఎల్ హెచ్ పి లు, ఆశావర్కర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SHARMILA ABDUL** (Old Name), W/o. **KAREEM BAIG**, Resident of D.No. 20-4/1-356, Y S R Street, New Rajarajeswari Peta Vijayawada, NTR District - 520015, Andhra Pradesh. I have changed my name as **ABDUL SHARMILA BEGUM** (New Name) W/o. **KAREEM BAIG**. Hereafter my name is known as **ABDUL SHARMILA BEGUM** (New Name) W/o. **KAREEM BAIG**.

CHANGE OF NAME

I, **WAHEEDA PARVEEN** (Old Name), W/o. **Mohammad Samivullah**, Resident of Door No. 42-6-54/1, Dabakotlu Centre, Ajitsinghnagar, Vijayawada, Krishna District, Andhra Pradesh. I have changed my name as **MOHAMMAD WAHIDA PARVEEN** (New Name) W/o. **Mohammad Samivullah**. Hereafter my name is known as **MOHAMMAD WAHIDA PARVEEN** (New Name) W/o. **Mohammad Samivullah**.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్లు అయిన ఎన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, హౌస్ నెం. 15-16-1/8సి, రోడ్ నెం.1, వెటర్నరీ కాలనీ కాపురస్తులు వి.శ్రీనివాసరెడ్డి, S/o. సుబ్బారెడ్డి, వి.సునీత, W/o.శ్రీనివాసరెడ్డి, బి.ప్రభావతి, W/o.నాగిరెడ్డి, బి.కిషోర్‌రెడ్డి, S/o. నాగిరెడ్డి అను వారు ఎన్.టి.ఆర్. జిల్లా, వీరులపాడు మండలం, కొణతాలపల్లి గ్రామ కాపురస్తులు శ్రీ వెంపరాల ప్రసాదరావు, S/o. వెంకటేశ్వరరావు, శ్రీ వెంపరాల మోహనరావు, S/o.రామకోటయ్య, శ్రీ వెంపరాల కొండలరావు చౌదరి, S/o.నరసింహారావు, శ్రీమతి వెంపరాల లక్ష్మి, W/o. శివాజీ అనువారు ఎన్.టి.ఆర్. జిల్లా, వీరులపాడు మండలం, కొణతాలపల్లి గ్రామ పంచాయతీ ఏరియాలో చేరిన డి.నెం.189 లో ఒక్కొక్కరు 9.5 సెంట్లు స్వాధీన హక్కు భుక్తములో వున్నటువంటి క్రింది షెడ్యూల్ ఆస్తికి నా క్లయింట్లు సదరు 38 సెంట్లు, విడివిడిగా 9.5 సెంట్ల చొప్పున కొనదలచి బయానాగా కొంత మొత్తమును కూడా చెల్లించియున్నారు. వెంపరాల సత్యనారాయణ, S/o. సుబ్బయ్య అనువారు 16-02-1993 తేదీన అన్ రిజిష్టర్డ్ వీలునామాను వ్రాసి 13-07-1997 తేదీన మరణించియున్నారు. సదరు విల్లు ప్రకారం భార్య వెంపరాల లచ్చమ్మ 05.11.2001 తేదీన మరణించిన తదనంతరము నుండి పై వారు స్వాధీన హక్కు భుక్తములో క్రింది షెడ్యూల్ ఆస్తి అనుభవించు చున్నారని తెలియజేయుచున్నారు. కనుక ఈ క్రింది షెడ్యూల్ ఆస్తిపై ఎవరికైనా ఏ విధములైన చెల్లదగు న్యాయపరమైన అభ్యంతరములు గాని, కోర్టు జప్తులు గాని, ఇంజక్షన్లు గాని వగైరాలు ఏమైనా ఉన్నచో ఈ ప్రకటన తేదీ నుంచి 7 రోజులలోపుల వి.శ్రీనివాసరెడ్డి, హౌస్ నెం. 15-16-1/8సి, జి4, రోడ్ నెం.1, వెటర్నరీ కాలనీ, విజయవాడ-8, సెల్ నెంబర్లు: 7674848687, 8465919175 అనే అడ్రస్‌కు రిజిష్టర్ పోస్ట్ తిరుగు టపా ద్వారా పంపవలెను. లేనిచో అభ్యంతరములు లేవని ఎంచి పైన తెలియజేసినటువంటి అనుభవ హక్కుదారులకు క్రయధనమును చెల్లించి వారిచే సంబంధిత రిజిష్ట్రారు వారి కార్యాలయములో విక్రయ దస్తావేజును రిజిష్టరు చేయించు కొనుదురని తెలియజేయుచున్నాము. అంతేగాక తదుపరి వచ్చు క్లయిములు, అభ్యంతరములు నా క్లయింట్లకు ఏవిధముగాను బైండు చేయజాలవని తెలియజేస్తున్నాము.

ఆస్తి షెడ్యూలు: కృష్ణా జిల్లా, ప్రస్తుతం ఎన్.టి.ఆర్.జిల్లా, వీరులపాడు మండలం, కొణతాలపల్లి గ్రామం, ఆర్.ఎస్.నెం.189 రు కు ఖాళీ స్థలంకు హద్దులు: తూర్పు: బి.నాగిరెడ్డి గారి స్థలం, పడమర: ఆర్.ఎస్. నెం.198, పంచాయతీ బజారు, ఉత్తరం: రైసుమిల్లు, దక్షిణం: బి.నాగిరెడ్డి గారి స్థలం. పై నాలుగు హద్దుల మధ్య యు|| 0.38 సెంట్లు స్థిరాస్తి నివేశన స్థలము, అందలి కట్టడములు మరియు యావత్ ఈజ్‌మెంట్ హక్కులతో కలిపి.

ఇట్లు: షేక్ ఇంతియాజ్,
B.Com, LL.B (గోల్డ్ మెడలిస్ట్), D.I.T., LL.M (Corporate and Security Law)
హై కోర్టు న్యాయవాది, విజయవాడ. సెల్: 7799 732 786